## క్లుప్తంగా

### వల్లంపూడిలో నేత్ర వైద్యశిబిరం


నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ వెంకటేష్‌రెడ్డి

**వేపాడ:** మండలంలోని వల్లంపూడి శివాలయం ప్రాంగణంలో స్థానిక బాపూజీ చేనేత సహకార సంఘం సభ్యుడు కవల సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ ఎన్‌జీఓ సౌజన్యంతో గురువారం నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరంలో ఆప్తాలమిక్ వెంకటేష్ రెడ్డి 60 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 10 మందిని నేత్ర శస్త్ర చికిత్సల నిమిత్తం విజయనగరం మహారాజ ఆస్పత్రికి రిఫర్ చేశారు. అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. అందచేసారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎన్‌జీఓ సభ్యులు ప్రసన్నకుమార్, దీపక్, రమేష్‌బొమ్మన తదితరులు పాల్గొన్నారు.

### మార్చి3న పల్స్ పోలియో


ర్యాలీ చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

**వేపాడ:** మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ జి.ఉమ కోరారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి నేతృత్వంలో మండల కేంద్రంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు అంగన్‌వాడీ కార్యక ర్తలు, ఆరోగ్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో అయిదేళ్ల లోపు ఉన్న 3,645 మంది చిన్నారులకు పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందన్నారు. 3వ తేదీన పోలియో చుక్కలు వేయని చిన్నారులకు, 4,5వ తేదీల్లో ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు వేయాలని సూచించారు. సీహెచ్‌ఓ ఆంజనేయులు, ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### క్రీడలకు ప్రోత్సాహం


గిరిజన యువకులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**శృంగవరపుకోట:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి తమ వంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని ధారపర్తి గిరిజన గ్రామంలో యువతకు గురువారం ఆయన క్రికెట్ కిట్లు, టీషర్టులతో పాటు రూ.10వేల నగదు అందజేశారు. స్థానిక, మండల నాయకులు పాల్గొన్నారు.

### వసతుల కల్పనకు తీర్మానం


సమావేశమైన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు

**లక్కవరపుకోట:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో పలు మౌలిక వసతుల కల్పనకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ తీర్మానం చేసిందని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తెలిపారు. పీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆస్పత్రికి కుర్చీలు, ఫ్యాన్‌లు సమకూర్చు తామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని, మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో భవన నిర్మాణ పనులను కమిటీ సభ్యులు పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎంపీ డీఓ కె.రూపేష్, వైద్యులు అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### స్కౌట్స్, గైడ్స్ దినోత్సవం


చీపురుపల్లి: క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న గుర్ల ఎస్‌ఐ భాస్కర్

**చీపురుపల్లి:** స్థానిక శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలలో ప్రపంచ స్కౌట్స్, గైడ్స్ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అతిథిగా హాజరైన గుర్ల ఎస్‌ఐ ఎస్.భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు స్కౌట్స్, గైడ్స్‌లో చేరడం ద్వారా శారీరక, మానసిక వికాసంతోపాటు సమాజ సేవపై అవగాహన పెరుగుతుందన్నారు. 1907లో ఏర్పడిన స్కౌట్స్, గైడ్స్ 57 మిలియన్ సభ్యులతో కొనసాగుతోందన్నారు. ప్రతీ విద్యార్థి స్కౌట్స్, గైడ్స్‌లో చేరాలన్నారు. అనంతరం జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థానిక కళాశాల విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ డి.శివప్రసాద్, కళాశాల గైడ్ కెప్టెన్ జి.కల్యాణి పాల్గొన్నారు.

**సోంపురం హైస్కూల్‌లో ..**

**వేపాడ:** సోంపురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి.ఏ.రాజు ఆధ్వర్యంలో గురువారం స్కౌట్స్, గైడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓ బాలభాస్కరరావు భారత్ స్కౌట్స్, గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. స్కౌట్ ఉద్యమ వ్యవస్థాపకులు బాడెన్ పావెల్‌కు ఘన నివాళి అర్పించారు. స్కౌట్స్ మాస్టారు పి.రమేష్ నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వలంటీర్ల సేవలను వెలకట్టలేం...

- సమాజంలో వలంటీర్లకు మంచి గుర్తింపు
- 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు


గంట్యాడ: వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబు

**గంట్యాడ:** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేమని, సమాజంలో వలంటీర్లకు మంచి గుర్తింపు ఉందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండ లంలోని కొండతామరపల్లో కళ్యాణ మండపంలో మండలస్థాయి 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లను సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలను సైతం అర్హులకు మంజూరు చేసేందుకు జన్మభూమి కమిటీలు లంచాలు వసూలు చేసేవని గుర్తుచేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన సాగుతోం దని, వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రజలకు పథకాలు, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందు తున్నాయని చెప్పారు. గతంలో ప్రజలు ప్రభుత్వ సేవల కోసం మండల, జిల్లా కేంద్రాల్లోని కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చే దని, నేడు ఆ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని తెలిపారు. రైతుల ముంగిటకే ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యం బాధ్యతను పెద్ద కొడుకుగా సీఎం జగన్ తీసుకున్నారన్నారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైఎస్సార్ సీ పీ నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, కిలపర్తి అప్పలనాయుడు, గనివాడ సన్యాసినాయుడు, కొడెల ముత్యాలనాయుడు, తహసీల్దార్ పి.నీలకం టేశ్వరరెడ్డి, ఎంపీడీఓ భవాని తదితరులు పాల్గొన్నారు.

**వలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికం**

**బొండపల్లి:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవ రణంలో గురువారం 'వలంటీ ర్లకు వందనం' కార్య క్రమం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను సన్మానించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా, అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రజలకు వలంటీర్ల ద్వారా పథకాలను అందిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో, మళ్లీ ఆయన తనయుడు సీఎం జగన్ మోహ న్‌రెడ్డి పాలనలోనే నియో జకవర్గంలో అభివృద్ధి జరిగిందే తప్ప టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఏమీ లేద న్నారు. దీనిపై ఎక్కడికైనా వచ్చి నిరూపించడానికి తాను సిద్ధమని చెప్పారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీరాజు,ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, వైస్ ఎంపీ పీలు మీసాల సరోజిని, జి.ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ బండారు బంగారం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, యువ నాయకులు బొత్స సాయిగురునాయుడు, గొట్లాం, రాచకిండాం పీఏసీఎస్‌ల చైర్మన్‌లు మహంతి రమణ, గొల్లు సతీష్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ, ఎంపీడీఓ ఎస్.హరిహరావు, నాయకులు మీసాల తులసీరాం, పెద్దమజ్జి గోపి, పోతల కన్నంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.


కొత్తవలస: సన్మానం పొందిన వలంటీర్లతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


బొండపల్లి: వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య,నాయకులు, అధికారులు

**వలంటీర్లు సంక్షేమ సేవకులు**

**కొత్తవలస:** ప్రభుత్వ పథకాలను రూపాయి అవినీతి, వివక్ష లేకుండా ప్రజలకు అందిస్తున్న వలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం గురువారం నిర్వహించారు. సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక అని అభివర్ణించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిల్లోనూ ప్రాణాలకు తెగించి వలంటీర్లు పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, కరోనా బాధితులకు మందులు అందజేయడం, ఇతర సేవలు అందించడం మరువలేనిదన్నారు. ఇలాంటి వ్యవస్థపై ప్రతిపక్ష పార్టీ నేతలు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ చేస్తున్న తప్పుడు ఆరోపణలు క్షమించరానివన్నారు.ఎంపీడీఓ ఎస్.రమణయ్య, ఎంపీపీ ఎన్.గోపమ్మ, జెడ్పీటీసీ ఎన్.శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం


గోపాలపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

**శృంగవరపుకోట:** పేద ప్రజల సంక్షేమం, వారి జీవనప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివా సరావు అన్నారు. 'గ్రామసందర్శన' కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం, గోపాలపల్లి గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల ప్రజల యోగక్షేమాలు, సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, అందుకే ధైర్యంగా మీ ముందుకు రాగలుగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. తాను పెద్ద ఇల్లు కట్టుకున్నానని, చాలా అవినీతి చేశానంటూ టీడీపీ నాయకులు ఇటీవల ఆరోపణలు చేశారని, అది వారి దిగజారు డుతనానికి నిదర్శనమన్నారు. నాభార్యకు ఇచ్చిన స్థలంలో నేను ఇల్లు కడితే తప్పా అని ప్రశ్నించారు. వీళ్లలా దగుల్బాజీ పనులు చేసి ఇల్లు కట్టుకోవాల్సిన పనిలేదని, కోట్ల సంపాదన వదులు కుని రాజకీయాల్లోకి వచ్చానని, టీడీపీ నేతలు అమెరికా వస్తే నా ఇల్లు చూపిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఎలక్షన్ దగ్గరవుతున్నకొద్దీ టీడీపీ నేతలు పచ్చి అబద్ధాలతో, బురదజల్లే ప్రచారం చేస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ, సర్పంచ్‌లు మిడతాన చిన్నంనాయుడు, కె.వెంకటరావు, జుత్తాడ సూర్యారావు, ఎంపీటీసీ జి.సన్యాసప్పడు, తగరంపూడి రమణ, రంది అనంత్, చప్ప భాస్కర్, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, మోడి కాశీవిశ్వనాథం, మమ్ములూరి సోంబాబు, ఎం.శ్రీను, ఎం.సత్యం, వినోద్, జి.ఈశ్వరరావు, డి.సన్యాసినాయుడు, ఆర్.వెంకటరమణ, అల్లు బుజ్జి, వెంకటరావు, సత్యనారాయణ, వై.అప్పారావు, వై.ఈశ్వరరావు, సీహెచ్.గణేష్, బంగారునాయుడు, పాల్గొన్నారు.

## 26న అధికారులతో మంత్రి బొత్స సమీక్ష

**మెరకముడిదాం:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సస త్యనారాయణ ఈనెల26వ తేదీన మండలానికి రానున్నారని ఎంపీడీఓ ఎం.పావని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులతో ఆరోజు ఉదయం 10 గంట లకు మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా స మావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

## సంక్షిప్తంగా...

**నేడు, రేపు తాగునీటి సరఫరాకు ఆటంకం**

**శృంగవరపుకోట:** తాటిపూడి రిజర్వాయర్ నుంచి ఎస్.కోట పట్టణానికి శుక్రవారం, శనివారం తాగునీరు సరఫరా నిలిపేస్తున్నట్లు తాటిపూడి వర్క్స్ జేఈఈ శైలజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రిజర్వాయర్ వద్ద హెడ్‌వర్క్స్ మెయింటెనెన్స్ కోసం రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపేస్తున్నామని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

**24న బాల్యవివాహాల నిరోధక చట్టంపై సదస్సు**

**చీపురుపల్లి:** రెవెన్యూ డివిజినల్ అధికారి బి.శాంతి ఆదేశాల మేరకు బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించేందుకు చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఈనెల 24న సదస్సు నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ పీఓ కె.వి.ఎన్.రాజేశ్వరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 24న మధ్యాహ్నం 3 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, చీపురుపల్లి,గరివిడి,మెరకముడిదాం,గుర్ల,రాజాం,వంగర, సంతకవిటి, రేగిడి ఆముదాలవలస మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు,ఎంఈఓలు,ఏపీఎంలు, ఎస్ఐలు, సీడీపీఓలు, ఎన్‌జీఓలు హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యుడు సీతారాం హాజరు కానున్నారని తెలిపారు.

**ఆలయ ముఖద్వార నిర్మాణానికి శంకుస్థాపన**

**బొండపల్లి:** నెలివాడ గ్రామదేవత బిట్రమ్మతల్లి ఆలయముఖద్వారం నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు తాళ్లపూడి అప్పలనాయుడు ఆధ్వర్యంలోగురువారం శంకుస్థాపన చేసారు. అప్పలనాయుడు సొంత నిధులతో ఆలయ ముఖ ద్వారం నిర్మించనున్నారు. పూజల్లో గ్రామ సర్పంచ్ తాళ్లపూడి కీర్తి ,ఉప సర్పంచ్ రాము, నాయకులు కునుకు అప్పారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**డీటీకి సన్మానం**


డీటీని సన్మానిస్తున్న తహసీల్దార్ సుదర్శన్

**దత్తిరాజేరు:** మండలం నుంచి విజయనగరం కలెక్టరేట్ భూసేకరణ కార్యాలయానికి ఇటీవల బదిలీ అయిన డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌ను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది గురువారం సన్మానించారు. తహసీల్దార్ సుదర్శన్, భూసర్వే డీటీ రత్నం,సర్వేయర్ తిరుపతిరావు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

**25న రక్తదాన శిబిరం**

**గజపతినగరం:** సహాయ స్ఫూ ఫౌండేషన్ సాధన యువజన సంఘం, అమ్మ సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25న రక్తదాన శిబిరం నిర్వహిం చనున్నట్లు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఎం.సాయిరేవంత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మెంటాడ జంక్షన్ రోడ్‌లో ఉన్న హర్షవర్ధన్ స్కూల్ సమీపంలో శిబిరం నిర్వహించనున్నామని, యువత రక్తదానం చేయాలని కోరారు.

**30 మద్యం సీసాలు పట్టివేత**

**వేపాడ:** మండలంలోని కొండగంగుబూడి పంచాయతీలోని ఎస్.కోట సీతారాంపురం గ్రామంలో వల్లంపూడి ఎస్ఐ రాజేష్ నేతృత్వంలో పోలీసులు గురువారం నిర్వహించిన దాడుల్లో ఓ వ్యక్తి వద్ద 30 మద్యం సీసాలు పట్టుకున్నారు. మద్యం సీసాలను సీజ్ చేసి, నిందితుడిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## నేడు...

**సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం**

**శృంగవరపుకోట:** ఎల్.కోట మండలంలోని కళ్లేపల్లి పంచాయతీ పరిధి సీతాగొర్లెవానిపాలెం గ్రామంలో సంపత్ వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని వేదపండితులు నేతేటి మధుకుమార్ శర్మ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ప్రత్యేక పూజలు, 1,116 కలశాలతో కుంబాభిషేకం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయం వద్ద అన్నసమారాధన, 3గంటలకు కోలాటం, సాయంత్రం 6.30గంటలకు భజనా కార్యక్రమాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

**విద్యుత్ సరఫరా నిలిపివేత**

**జామి:** అలమండ గ్రామానికి శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ ఏఈ దేముడుబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలమండ 11 కేవీ విద్యుత్ ఫీడర్ మెయింటెనెన్స్ పనుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నామని, గ్రామస్తులు సహకరించా లని కోరారు.

**ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం**

**లక్కవరపుకోట:**తారమాపల్లి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించనున్నారని పీఆర్ జేఈ వీరలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే అదే గ్రామంలో 'గ్రామసందర్శన' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్రామంలో పర్యటిస్తారని, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

### వంద రోజులు పని కల్పించకుంటే చర్యలు

**వేపాడ:** ఉపాధి హామీ వేతనదారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 100 రోజులు పనికల్పించని ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తప్పవని డ్వామా పీడీ జి.ఉమాపరమేశ్వరి హెచ్చరించారు. మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై ఇటీవల డీఆర్పీలు సోషల్ ఆడిట్ చేశారు. ఆడిట్ నివేదికలపై మండల కేంద్రంలోని గ్రామసచివాలయం వద్ద గురువారం ప్రజావేదిక నిర్వహించారు.వల్లంపూడి, గుడివాడ,దబ్బిరాజుపేట, తదితర పంచాయతీల్లో వందరోజులు పనిచేసి న వేతనదారులు ఒక్కరూ లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లపై డ్వామా పీడీ అసంతృప్తి వ్య క్తం చేశారు. పలు పంచాయతీల్లో మస్తర్లు వేసి వేతనదారులతో సంతకాలు చేయించకపోవ డం, మస్తర్లు లేకుండా పేమెంట్ చేయడం,ఇతర అవకతవకలను గుర్తించి విస్మయం వ్యక్తం చేశారు. మండలంలో 12 18 పనులకు వేతనదారులకు, మెటీరియల్ పనులకు కలిపి రూ. 15, 55,14,351 ఖర్చు చేసినట్లు ఎస్ఆర్‌పీ ఎస్. అచ్యుతరావు తెలిపారు. డీవీఈఓ ఎల్.వెంకటనాయుడు, అంబుడ్స్‌మన్ అన్నపూర్ణదేవి, ఎస్.కోట ఏపీఓ ఎస్.శారదాదేవి, ప్రిసైడింగ్ అధికారి జనార్ధనరావు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, ఏపీఓ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత


బొండపల్లి: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


చీపురుపల్లి: బాధితురాలు సరోజినికి చెక్ అందజేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

**బొండపల్లి:** మండలంలో ఇద్దరికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మండల కేంద్రంలో గురువారం అందజేశారు. గొల్లుపాలెం గ్రామానికి చెందిన రొంగళి అక్కమ్మ, మరువాడకు చెందిన దాసరి సోమమ్మ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరగా.. ఆయన సీఎం రిలీఫ్ ఫండ్‌కు సిఫార్సు చేశారు. అక్కమ్మకు రూ.2.80 లక్షలు, సోమమ్మకు రూ.1.50 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే అందజేసి, మెరుగైన వైద్యసేవలు పొందాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి.ప్రభూజీరాజు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు బొత్స సాయి గురునాయుడు,గొల్లుపాలెం సర్పంచ్ పోతల రమణమ్మ,నాయకులు పోతల కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం**

**చీపురుపల్లి:** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆపన్నహస్తంలా ఆదుకుంటోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు.చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి వంగపల్లిపేట గ్రామానికి చెందిన ఉత్తరావల్లి సరోజిని కుమార్తె స్వాతి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తమకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని ఎంపీని కోరగా, ఆయన సీఎం రిలీఫ్ ఫండ్‌కు సిఫార్సు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.52 వేలు మంజూరు కాగా, సంబంధిత చెక్‌ను బాధితురాలి తల్లి సరోజినికి ఎంపీ పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం అందజేశారు. ఎంపీటీసీ గిరడ రాందాసు, వార్డు మెంబర్ పోలీసు తదితరులు పాల్గొన్నారు.

# 'అవంతి'లో ప్రాంగణ ఎంపికలు


విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ నిర్వహిస్తున్న హెచ్‌ఆర్ బృందం

**చీపురుపల్లిరూరల్(గరివిడి):** గరివిడిలోని అవంతి సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వ హించారు. బెంగుళూరుకు చెందిన కోడ్‌నెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ హెచ్‌ఆర్ టీమ్ రెహుల్, గజేంద్రసింగ్ విద్యార్థులకు ఆన్ లైన్ పరీక్షలు, గ్రూప్ డిస్కషన్, మౌఖిక ఇంటర్వ్యూలు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపిక లకు అన్ని అవంతి విద్యాసంస్థల నుంచి బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వివిధ బ్రాంచ్‌లకు చెందిన 126 మంది విద్యార్థులు హాజరు కాగా 28 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్, జావా, పైథాన్, ఫుల్‌స్టాక్, టెస్టింగ్ టూల్ తదితర కోర్సుల్లో కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారని చెప్పారు. అనంతరం అల్ట్రాఇన్ఫోటెక్, ప్రైమ్ ఫోకస్ టెక్నాలజీస్, సోనాట సాఫ్ట్‌వేర్, బైట్ల సాఫ్ట్‌వేర్, సింగపూర్ ఇన్ఫోటెక్ వంటి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు.

### పథకాలను సద్వినియోగించుకోండి


ప్రజలకు పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు

**గజపతినగరం రూరల్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు రెడ్డి పావని, ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షు డు దేవర ఈశ్వరరావు సూచించారు. ప్రజాపోరుయాత్రలో భాగంగా మండలంలోని మధుపాడ గ్రామంలో గురువారం సాయంత్రం వారు పర్యటించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, నాయకులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల ప్రారంభం


అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

**బొండపల్లి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో రూ.54 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు కార్యాలయాల ఆధునికీకరణ, సభావేదిక నిర్మాణం చేపట్టామని ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభాజీరాజు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, యువ నాయకుడు బొత్స సాయిగురునాయుడు, వైస్ ఎంపీపీలు మీసాల సరోజిని, గొండేల ఈశ్వరరావు, గొట్లాం,రాచకిండాం పీఏసీఎస్‌ల చైర్మన్‌లు మహంతి రమణ, జి.సతీష్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ, తహసీల్దార్ హనుమంతు రా వు, ఎంపీడీఓ ఎస్.హరిహరావు, పంచాయతీరాజ్ జేఈఈ కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# సచివాలయాలు.. సకల సేవల నిలయాలు

- రాజుపాత్రునిపాలెం సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి
- 114 మందికి ఇళ్లపట్టాల పంపిణీ


సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

**కొత్తవలస:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సకలు సేవలు ఉన్న ఊరిలోనే అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండ లంలోని కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలోని రాజుపాత్రునిపాలెం గ్రామాలో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-5 భవనాన్ని గురువారం ఆయన ప్రా రంభించారు.అంతకుముందు 'గ్రామ సందర్శన' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి వా రి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కా దని, చేతల ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారని చెప్పారు. అవినీతి రహిత సంక్షేమపాలన అందించా మని, మరోమారు అవకాశం కల్పించాలని కోరారు. బూటకపు హామీలు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీతో పాటు ఆ పార్టీ మిత్రపక్షాలు సిద్ధంగా ఉన్నాయని, వారిని నమ్మవద్దని హితవు పలికారు.

**ఇళ్ల పట్టాల పంపిణీ**

కొత్తవలస మేజర్ పంచాయతీ సచివాలయం-5 పరిధిలోని చీపురువలస,రాజుపాత్రునిపాలెం గ్రామాల్లోని 114 కుటుంబాలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ సి.చంద్రశేఖరరావు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బినాయు డు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, సర్పంచ్ మచ్చరామస్వామి, నాయకులు పి.ఎస్.ఎన్.పాత్రుడు,రామన్నపాత్రుడు, పూసర్ల రఘు, కారుమూరి కృష్ణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.